REGD. NO. A. 18 | విడి ప్రతి 0-20 న. పై | శుక్రవారం 3-11-61

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 44



నెల్లూరుజిల్లాలో గుల్హాతీ కమిషన్ సభ్యుల పర్యటన

# మోపాడు, కనిగిరులకు గుల్హాతీ కమిషన్ రాక

## వరిసాగుకు నీరుకోరితే వేరుశనగ వేసుకోమని సలహా!

## 1951 ఒప్పందాన్ని మార్చరాదు: కుడికాల్వను పూర్తిగా త్రవ్వాలె!

### ముక్త కంఠంతో అన్నిపార్టీల నాయకుల వినతి

ఒకటవతేది నెల్లూరుజిల్లా మోపాడుకు విచ్చేసిన గుల్హాతీ కమిషన్ సభ్యులు శాసనసభ్యులు తదితరులతోజరిపిన ఇష్టాగోష్ఠి సంప్రదింపులలో, నాగార్జునసాగరం కుడికాల్వ క్రిందవున్న జిల్లాలోని మెట్టతాలూకాలు మరే నీటివసతిలేక క్షామానికి గురియవుతున్నవని ప్రజా ప్రతినిధులుచెప్పగా, వరికంటే లాభదాయకమైన వేరుశనగ పండించుకోవచ్చుగదా అని, కమిషన్ అధ్యక్షుడైన శ్రీ గుల్హాతీ ఎదురుసూచన జేశారు. జిల్లాలో ప్రత్తి పండదా అని ప్రశ్నించి, లేదని తెలుసుకున్నారు.

గుల్హాతీకమిషన్ సభ్యులు నంద్యాలనుండి మోపాడు విచ్చేశారు. జిల్లాకాంగ్రెసు, జిల్లాపరిషత్తుల తరపున జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు, శాసనసభ్యుడు అయిన శ్రీ ఆనం సంజీవరెడ్డి; జిల్లా రైతులపక్షంగా రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, తదితరులు 1951 ఒడంబడికను తిరగతోడగూడదని, జిల్లామెట్టతాలూకాలకు ఏకైక నీటి ఆధారమైన నాగార్జునసాగరం రెండవదశను నిర్మించాలని నివేదికలు సమర్పించారు.

కమిషన్‌సభ్యులు కనిగిరిగూడా సందర్శించి, అచ్చట జరిగిన బ్రహ్మాండమైన సభలో నివేదికలు స్వీకరించారు. కనిగిరిలో శ్రీ గుల్హాతీ రెండేరెండు మాటలు చెప్పారు. తనకిచ్చిన స్వాగతానికి కృతజ్ఞత వెల్లడిస్తూ, ప్రజల విజ్ఞాపనలను జాగ్రత్తగా పరిశీలించగలమని హామీ యిచ్చారు.

### "ఏమి కావాలె"

—తెలుగులో గుల్హాతీ ప్రశ్న.

### "నాగార్జునసాగర్!"

—అప్రయత్నంగా ప్రజల ఉద్ఘోష.

నంద్యాలనుండి మోపాడుకు వస్తూ శ్రీ గుల్హాతీ, ఉదయగిరి తాలూకా రామగాంధీపురంలో ఆగి, అచ్చట చేరినప్రజలను "మీకు ఏమికావాలె" అని తెలుగులో ప్రశ్నించారు, వెంటనేగ్రామస్తులు "మాకు నాగార్జునసాగర్ కావాలె" అని అప్రయత్నకృతంగా ముక్తకంఠముతో నినదించారు.

కమిషన్ సభ్యులు మార్గమధ్యంలో అనేకచోట్ల దిగి బావులు వగైరాలను చూస్తూ వచ్చారట. నెల్లూరు జిల్లాలో మాత్రం ఒక్క రామగాంధీపురంలో దిగి ప్రజలను పలుకరించారు.

కమిషన్ సభ్యులు ప్రత్యేక కార్లలో నాటి మధ్యాహ్నం 2 గంటలకు మోపాడు రిజర్వాయరువద్దవున్న బంగళాకు చేరారు. అనధికార, అధికారముఖ్యులు, శాసనసభ్యులు వారికి ఘనమైన స్వాగతమిచ్చారు. బంగళా రోడ్డుకిరువైపుల 1951 ఒప్పందాన్ని మార్చరాదని, నాగార్జునసాగరం కుడికాల్వను ప్రారంభించాలని, సోమశిల కావాలనే నినాదాలుగల ఫలకాలు అమర్చబడినవి.

పార్లమెంటుసభ్యుడు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి, జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ నల్లమోతు చెంచురామానాయుడు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డి వగైరా అనేకమంది కాంగ్రెసువాదులు; రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, కందుకూరు శాసనసభ్యుడు శ్రీ దివి కొండయ్యచౌదరి, శాసనమండలిసభ్యులు శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి, శ్రీ బెజవాడ పాపిరెడ్డి, ధనెంకుల నరసింహం మున్నగు స్వతంత్రపార్టీ నాయకులు; శాసన

—కొరవ 6-వ పేజీలో

## హైదరాబాదు లేఖ

★ నెల్లూరు మూడుసీట్లు ఢిల్లీలో మారకపోవచ్చు

★ మరో ఐదారుగురు మహిళలకు టిక్కెట్లు రావచ్చు

★ ముస్లింల ఆందోళన: మౌలాసాహెబ్‌కు లాభం?

★ వెనుకబడిన వర్గాలలో కాపులను, తెలగలను చేర్చడంలోగల రాజకీయాలు

రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికలసంఘంలోను, కాంగ్రెసు సంఘంలోను దాదాపు రెండు వర్గాలుగా చీలిపోయినట్టున్న బ్రహ్మానందరెడ్డి, అల్లూరిబ్రహ్మానందాలమధ్య 50 సీట్ల విషయం మినహాయిస్తే, మిగతావి దాదాపు చెరిసగంగా టిక్కెట్లు పంపిణీ జరుగుతుందని తొలిసారిగా 'జమీన్ రైతు' వెల్లడించగలిగింది.

ఆనాడే మన రాజకీయ విశేషాల సూచీయ గల్గినవిధంగానే, దాదాపు అదేశాతాన సీట్ల పంపిణీ జరిగినట్లు ప్రకటితమైన ప్రదేశ్ కాంగ్రెస్ జాబితాను శ్రద్ధగా పరిశీలిస్తే రాజకీయజ్ఞులందరికి తేటతెల్లమౌతుంది. పేచీలోఉన్న సీట్లుగూడా ఆనాడు మనవిశేషాల తెల్పినట్లు 50 మాత్రమే ఉన్నాయి. ఆ యాభై సీట్లలోను ముఖ్యమంత్రి సంజీవయ్య అభ్యంతరములకు చెందినవి 22 వీటిలో రెండు నెల్లూరు జిల్లాకు సంబంధించినవి. ముఖ్యమంత్రి సంజీవయ్య సూచనప్రకారం ఉదయగిరి అసెంబ్లీ సీటు షేక్ మౌలాసాహెబ్‌కు యివ్వాలని, సూళ్లూరుపేటసీటు శ్రీనివాసులురెడ్డికి యివ్వాలనీ ఉన్నది. ముఖ్యమంత్రి అభ్యంతరం తెల్పారు కాబట్టే నేనెందుకు ఊరుకోవాలి అంటూ శ్రీ ఎ. సి. రెడ్డిగారు

—కొరవ 7-వ పేజీలో

... నిర్మల ...

కాఫీపొడి - కాఫీగింజలు

| | | |
|---|---|---|
| స్పెషల్ కాఫీపొడి | 400 గ్రాముల | రూ. 3—25 |
| ప్లాంటేషన్ కాఫీపొడి "A" | 400 గ్రాముల | 3—00 |
| హోటలు కాఫీపొడి | 400 గ్రాముల | 2—75 |

ప్యాకింగు : 400; 200; 100; 50 గ్రాముల్లో దొరకును.


| | | |
|---|---|---|
| నీలగిరి గుండు కాఫీగింజలు | 1 కిలో | రూ. 5—40 |
| " "A" బద్ద " | 1 కిలో | 5—10 |
| రొబస్టా గుండు కాఫీగింజలు | 1 కిలో | 3—90 |

పై ధరలపైన సేల్సుటాక్సులేదు - వ్యాపారస్థులకు మంచికమీషన్.

గ్రాము : నిర్మల ఫోన్ : 280

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు




## ● క్రూషేవ్‌చెప్పే కుంటివమాటను లోకంనమ్మదు
## ● హితైషుల సలహాలనుసైతంవినలేని రష్యాస్థితి
## ● ఈమహాతమోరాశిలో కన్పిస్తున్నకొద్దివెలుగు
## ● ఎర్రటిప్రపంచంనుండే రష్యానియంతకు తాకిడి

ఆ భయంకరమైన ప్రయోగం చేయవద్దు బాబూ! నామాట వినూ!—అని మన ప్రధాని రష్యానియంతను ఉద్దేశించి బహిరంగంగా ప్రాధేయపడుతున్నాడు—అవైపునుంచి ప్రయోగం జరిగిపోయిందని మాస్కోలో సమావేశమవుతూవుండే రష్యా కమ్యూనిస్టుపార్టీ సభలో బహిరంగప్రకటన జరిగింది. (ఐతే, ఇతర శాస్త్రజ్ఞుల అభిప్రాయంలో 50 మెగటన్నుల బాంబును రష్యనులు ప్రయోగించలేదు. అప్పుడు కాకపోతే ఆ తర్వాత ప్రయోగించి వుంటారు; అప్పుడు తక్కువశక్తిగలబాంబును ప్రయోగించి వుంటారు. బహుశా, బాంబు ప్రయోగంవలనకలిగే మృత్యుధూళికి భయపడి, రష్యనులు మొదట తక్కువ శక్తిగలదానినే ప్రయోగించివుండవచ్చును).

ఎర్రటి ప్రపంచ నాయకులలో రష్యా నియంతయే సౌమ్యుడనీ, శాంతివాదియనీ, చిత్తశుద్ధితోనే సహజీవనాన్ని ఆపేక్షిస్తున్నాడనీ అంటున్నారు. నిజమే కావచ్చును. పాశ్చాత్యదేశాలలో కలుషబుద్ధిగలవర్గాలలో యిదేఅభిప్రాయం వ్యాపించియున్నది. అట్టి శాంతికాముకుడే ఈ ప్రయోగాలు మానకపోతే, ఇక మిగిలిన అశాంతికాములు ప్రబలితే, ఏమైపోతుందో ఈలోకం?

రష్యనుల భయంకర ప్రయోగాలు లోకాన్ని కలవరపరచినవి. ఈ విషయమై డాక్టర్ పాలింగ్ అభిప్రాయం గమనించదగినది. ఈయన అమెరికావాసి. 1954 లో బయోకెమిస్ట్రీ (రసాయనశాస్త్రంలో ఒక శాఖ) లో పరిశోధనకై ఈయన నోబెల్ బహుమతిని పొందెను. రష్యా సైన్స్ అకాడమీలో ఈయనకు సభ్యత్వం లభించినది. కాలిఫోర్నియా టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ యొక్క పాసెడానా స్థావరంలో ఈయన కృషిచేస్తున్నాడు. అక్కడనుండి ఆయన సోవియట్ రష్యా ప్రభుత్వాన్నీ, ప్రజలను ఉద్దేశించి ఈ విధంగా నవంబర్ 20 న రేడియోద్వారా ప్రకటించాడు: 'మీరు ప్రయోగింపతలపెట్టిన 50 మెగటన్నుల హైడ్రోజన్ బాంబు రాబోవు తరములందు జన్మించబోవు 40 వేలమంది శిశువులకు అతిమితమైన అంగవైకల్యాన్ని కలిగించడానికి కారణమవుతుంది. వాతావరణంలో చేరిపోయిన మృత్యుధూళి ఫలితంగా ఆ తర్వాతి తరాలవారు మరి కొన్నిలక్షలమంది శిశువులకిట్టి దుర్గతి కలగవచ్చును. అంతేగాక 50 మెగటన్నుల బాంబు ప్రేలుడువలన ట్రాపోస్ఫేర్ అనగా అతిక్రిందుగా దిగబడే మృత్యుధూళి ఫలితంగా సోవియట్‌రష్యా ప్రజలకు, జపాన్ ప్రజలకు మృత్యువు సంభవము.' అణ్వాయుధాలను తీసివేయవలెనని చాలకాలంగా ప్రచారం చేస్తూవచ్చిన

—కొరవ 12-వ పేజీలో


THE CANARA BANKING CORPORATION Ltd.,

(Estd : 1906) (Regd , Office : UDIPI; S. I.)

**Administrative Office : MANGALORE-1.**

**(A SCHEDULED BANK)**

# కార్పొరేషన్ బ్యాంకు

డిపాజిట్లమీద యీ క్రింద పేర్కొనిన వడ్డీరేట్లిచ్చుటకు సంసిద్ధముగావుంది

| టరమ్ డిపాజిట్లు:- | | | ఏడాదికి నూటికి:- |
|---|---|---|---|
| 3 రోజులకు | ఆపైన | 30 రోజులకు | $3\frac{1}{2}$ |
| 31 రోజులకు | ,, | 60 రోజులకు | $3\frac{3}{4}$ |
| 61 రోజులకు | ,, | 90 రోజులకు | 4 |
| 91 రోజులకు | ,, | 12 నెలలలోగా | $4\frac{1}{4}$ |
| 12 నెలలకు | ,, | 24 నెలలలోగా | $4\frac{1}{2}$ |
| 24 నెలలకు | ,, | 48 నెలలలోగా | 4¾ |
| 48 నెలలకు | ,, | 60 నెలలలోగా | 5 |
| 60 నెలలకు | ,, | | $5\frac{1}{4}$ |
| 5 సంవత్సరాల వజ్రోత్సవ డిపాజిట్లకు: | | | $5\frac{1}{4}$ |
| సేవింగ్సు బ్యాంకు అకౌంట్లు: | | | 3 |

ఇంకా ఇతర వివరాలకు,

ఆంధ్రప్రదేశ్‌లోని మా బ్యాంకి యీ క్రింది బ్రాంచీలను కలిసికోండి.

చిత్తూరు * రాయదుర్గ్ * ఆదోని * హైదరాబాద్ * సికింద్రాబాద్ *
నెల్లూరు * కడప * ప్రొద్దుటూరు * నంద్యాల * తాడిపత్రి * చీరాల.

## ది కెనరా బ్యాంకింగు కార్పొరేషన్

లిమిటెడ్

(స్థాపితము : 1906) (రిజిస్టర్డు ఆఫీసు : ఉడిపి, సౌత్‌ఇండియా)

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు : మంగళూరు-1.

( షెడ్యూల్డు బ్యాంకు )


ఈవారంలో

# మనదేశం

## నెహ్రూ అమెరికాయాత్ర

ప్రధాని శ్రీ నెహ్రూ శనివారం అమెరికాను సందర్శించుటకు వెడుతున్నారు. నెహ్రూ అమెరికా యాత్రపట్ల యావత్ప్రపంచమూ అత్యంత ఆసక్తిని ప్రదర్శిస్తున్నది. వచ్చేవారం అమెరికా అధ్యక్షునితో శ్రీ నెహ్రూ అంతర్జాతీయ సమస్యలపై పరస్పరం సమాలోచనలు జరుపుతారు. అందువల్లనే యీ వారమంతా తన సలహాదార్లతో, అంతర్జాతీయ పరిస్థితిని, వివిధ ప్రపంచసమస్యలపట్ల యిండియా వైఖరినిగురించి చర్చించారు. ఉభయరాజ్యాల నాయకుల చర్చలలో బెర్లిన్, లావోస్, కాంగో, చైనా, మధ్యప్రాచ్యం, ఆఫ్రికాదేశాల సమస్యలూ, పోర్చుగల్ వలసవిధానమూ, తటస్థరాజ్యాల వైఖరి ప్రధానాంశాలు కాగలవని ఆశింపబడుతున్నది. సమాలోచనల ఫలితంగా వివిధ అంతర్జాతీయ సమస్యలపట్ల నెహ్రూ—కెన్నడీల మధ్య ఏకాభిప్రాయం సాధ్యం కాకపోయినప్పటికీ, పరస్పర అవగాహనకు అవకాశం లేకపోలేదు. అమెరికా విదేశాంగ నీతిమీద అమెరికాలోనే ఏకాభిప్రాయం లేనప్పుడు, యిండియా—అమెరికాల విదేశాంగ విధానాలు సమన్వయం కాగలవని ఆశించడం పొరపాటు కావచ్చు. బెర్లిన్, చైనాసమస్యల విషయంలో ఉభయదేశాల వైఖరులకు యెక్కడా సమన్వయమే లేదు. కాని కాంగో సమస్య, ఐరాస వ్యవస్థను పటిష్ఠంచేసే విషయంలోను అమెరికా—ఇండియా వైఖరుల మధ్య సమన్వయం సాధించడానికి అవకాశమున్నది. నిరాయుధీకరణ సమస్యపై, కంట్రోలు పెట్టాలనే అంశంమినహా, ఇండియా, అమెరికాల దృక్పథాలు చేరువలోనున్నవి. రష్యా అణ్వాయుధ పాటవపరీక్షల నిలుపుదల గురించి నెహ్రూ నిరసన, అమెరికన్లకు ఎంతో సంతృప్తిని కలిగించి వుంటుంది. తటస్థరాజ్యాల బెల్‌గ్రేడ్ సమావేశంపట్ల అమెరికన్లలో ఏర్పడిన దురభిప్రాయాలను తొలగించుటకు నెహ్రూ ప్రయత్నించవచ్చు. మొత్తంమీద నెహ్రూ-కెన్నడీ సమావేశం చరిత్రాత్మకమూ, రెండుదేశాలకూ ఉభయతారకమూ కాగలదనుటలో ఎట్టి సందేహమూ లేదు.

## లీగ్ రాజకీయాలు

మనదేశంలో ముస్లింలీగు రాజకీయాలు ముదురుపాకాన పడ్డాయి. ఈవారం మద్రాసులో జరిగిన భారత ముస్లింలీగు కౌన్సిల్ సమావేశంలో ఆ సంస్థ నిర్వాహణ విషయంలోను, అది అవలంబిస్తున్న విధానాలపట్ల ఏర్పడివున్న అసంతృప్తి లోకానికి వెల్లడి కావడం సంతోషదాయకమైన విషయం. మద్రాసు సమావేశంలో లీగ్‌కౌన్సిల్‌లోని తొమ్మండుగురు సభ్యులలో అయిదుమంది ఆ పార్టీవిధానాలను విమర్శించారు. ఇటీవల కేరళలో లీగ్ కేవలం మత దృక్పథంతో వ్యవహరిస్తున్నందువల్లను, యిటీవల ఉత్తరహిందూస్థానంలో మతవిద్వేషాలు ప్రబలినకారణంగా భారత ముస్లింలీగు దృక్పథంలో మార్పురావాలని యీ సమావేశకర్తల అభిప్రాయం. ఇకమీదట ముస్లింలీగు రాజకీయసంస్థగా కాకుండా, ముస్లిముల సాంఘిక, ఆర్థిక, సంస్కృతుల అభివృద్ధికి కృషిచేసే సంస్థగా వ్యవహరించాలని మద్రాసు సమావేశం అభిప్రాయం. ఈ సమావేశంలో ఏకాభిప్రాయ

—కొరవ 12-వ పేజీలో

# పల్లెలు

## వర్తకుల హర్తాళాలు

అమ్మకంపన్ను చట్టసవరణను నిరసనగా, రాష్ట్రవర్తక సంఘ ఆదేశాన్ని మన్నించి, సూళ్ళూరుపేట బజారులోని అన్ని అంగళ్ళు 26 తేది మూసివేయబడి, పూర్తి హర్తాళ్ జరుపబడింది. —టి. వెంకటేశ్వర్లు.


* * *

కోవూరు వర్తకులుకూడా 26 తేది క్రొత్త విక్రయపన్నుల చట్ట సవరణకు వ్యతిరేకంగా హర్తాళ్ జరిపారు. ఆనాటి సాయంకాలం శ్రీ ఏల్చూరు సుబ్బరాయుడుశ్రేష్ఠి అధ్యక్షతన శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో జరిగిన వ్యాపారస్థుల సమావేశంలో క్రొత్త సవరణలను నిరసిస్తూ, అర్జి పెన్నుద్వారా వాటిని రద్దుపరచవలసిందిగా కోరుతూ తీర్మానించబడింది. —చీమకుర్తి వెంకటసుబ్బరావు.

* * *

బుచ్చిరెడ్డిపాలెం వర్తకసంఘంవారు ఆంధ్ర ప్రభుత్వం చేసిన నె 26 న అమ్మకం పన్ను

—కొరవ 10-వ పేజీలో



నెల్లూరు స్టోన్‌హవుస్‌పేట శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో రూ 42,000 ల వ్యయంతో ప్రేమ సంఘంవారిచే రమ్యంగా నిర్మింపబడి, గత 19 తేది శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారిచే ప్రవేశోత్సవం జరుపబడిన భగవద్గీతా భవనం. ఇందులో చలువరాతి శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ఠగూడా జరిగింది.

# ఇతర జిల్లాలు

## జిల్లాపాలనాసంస్థగా పరిషత్తు

### ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రకటన: తిరుపతిలో పంచాయతీరాజ్య సమ్మేళనం

గతవారం తిరుపతిలో విశ్వవిద్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర పంచాయతీరాజ్య సమ్మేళనం వైభవంగా జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య సమ్మేళనానికి ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్రమంత్రులు, జిల్లాపరిషత్ అధ్యక్షులు, పంచాయతీసమితుల అధ్యక్షులు, జిల్లాకలెక్టర్లు, రాష్ట్రప్రభుత్వ వివిధ శాఖాధికారులు చాలమంది పాల్గొన్నారు. మూడురోజులపాటు, రాష్ట్రంలో పంచాయతీరాజ్యం ఎట్లా అమలుజరుగుతున్నదీ అధికారవర్గమూ, ప్రతినిధులూ సింహావలోకనం చేశారు. పంచాయతీరాజ్ సమస్యలపైగూడ సుదీర్ఘమైనచర్చలు జరిపారు.

పంచాయతీరాజ్ పనిచేస్తున్న తీరును గురించి, జిల్లాపరిషత్ అధ్యక్షులు, జిల్లాకలెక్టర్లు సంతృప్తిని ప్రకటిస్తూ, నిర్మాణాత్మకమైన సూచనలుచేశారు. పైలట్ ప్రాజెక్టుల నిర్వహణలో తమ అనుభవాలను వెలిబుచ్చుతూ, ఎక్కువపథకాన్ని మంజూరుచేయాలనికోరారు. మానవశక్తి వినియోగాన్నిగురించికూడ సముచిత సూచనలు చేశారు.

ప్రణాళికాశాఖ కార్యదర్శి శ్రీ సి. నరసింహంగారు చర్చలను ప్రారంభిస్తూ, పంచాయతీలు, సహకార సంఘాలు, పాఠశాలల పాత్ర, పరస్పర సంబంధాలను వివరించారు. గ్రామీణ మానవశక్తి వినియోగానికుద్దేశింపబడిన పైలట్ ప్రాజెక్టులు, ప్రస్తుతం రాష్ట్రంలో మూడుమాత్రమేనని; మున్ముందు గ్రామాలను పారిశ్రామికీకరణం చేయునుద్దేశ్యముతో వ్యవసాయాభివృద్ధికి కృషిచేయాలనిచెప్పారు. అధికారులు, అనధికారులు పరస్పరం సహకరించి, పంచాయతీరాజ్‌ను జయప్రదమొనర్చాలని శ్రీ నరసింహం విజ్ఞప్తిచేశారు. నిర్బంధ ప్రాథమికవిద్య సమలుజరుపుటలో 60 ఏండ్ల వయస్సువచ్చేవరకు రిటైర్డుటీచర్లను పునర్నియామకంచేసే ప్రతిపాదనను సానుభూతితో పరిశీలిస్తామని చెప్పారు. ఉపాధ్యాయవృత్తిలో చేరగోరు ప్రీ యూనివర్సిటీ వారికి నాలుగేండ్ల డిగ్రీకోర్సును ప్రవేశపెట్టే విషయం వైస్ ఛాన్సెలర్ ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు.

సమ్మేళనం చర్చలను ప్రణాళిక శాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ముగింపుచేస్తూ, గత రెండేళ్లలో పంచాయతీరాజ్ నిర్వహణ పట్లను; అధికార అనధికారులమధ్యపరస్పరం సహకారం పెంపొందడంపట్ల సంతోషాన్ని ప్రకటించారు. స్థానిక సంస్థలకు క్రమానుగతంగా సంపూర్ణాధికారాలు దత్తంచేయబడగలవనీ, జిల్లాపరిపాలనాసంస్థగా జిల్లాపరిషత్తు రూపొందించబడుతుందనీ చెప్పారు. ఆసీప గ్రామీణ అవసరాలను తీర్చుటకు; దారిద్ర్య నిర్మూలనకు కృషిచేయవలసిందిగా ఉద్బోధించారు. పంచాయతీరాజ్య నిర్వహణలో ఎదుర్కొనే సాధకబాధకాలను తొలగించుటకు సహాయపడగలనని ప్రణాళికామంత్రి హామీయిచ్చారు.

#### గుత్తాతీసంఘ పర్యటన

మైసూరు రాష్ట్రంలోని కృష్ణానది ఎగువ ప్రాంతాలను గుత్తాతీసంఘం పరిశీలించి, అక్టోబరు 30 తేదీనుండి ఆంధ్రప్రాంతంలోని అనంతపురం, కర్నూలు, కడపజిల్లాలలో, మహబూబ్‌నగర్ జిల్లాలోని ఉప్పల్ కుచ్చిపసప్పడుగద్వాల, ఆలంపురం తాలూకాలనుండి పేలాదిగా ప్రజలువచ్చి విజ్ఞప్తులను సమర్పించారు. శాసనసభ్యుడు శ్రీ కె. సత్యనారాయణరెడ్డి, పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరరెడ్డి ప్రజల అభిప్రాయాలను గుత్తాతీసంఘంవారికి వ్యక్తపరచారు.

నీటిసరఫరా నిరాటంకంగా జరిగేందుకు రాజోలిబండ ప్రాజెక్టు హెడ్‌వర్క్సుపై యాజమాన్యాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మార్చాలని సిఫార్సు చేయవలసిందిగా

—కొరవ 9-వ పేజీలో

## బొటనవ్రేలు చీక్కొనేపిల్లలు పరీక్షలు తప్పుతున్నారు!

బొటనవ్రేళ్ళు చీక్కొనేవాళ్ళు, గోళ్ళు కొరుక్కొనేవాళ్ళు, ముక్కులు పట్టుకొనేవాళ్ళు అయిన పిల్లలు యీ అలవాట్లు లేనివాళ్ళకంటే జాస్తిగా పరీక్షల్లో తప్పే అవకాశాలున్నాయని 'జర్నల్ ఆఫ్ ది రాయల్ సొసైటీ ఆఫ్ మెడిసిన్'లో ఇద్దరు శిశువైద్యప్రవీణులన్నారు. (నఫీజా)

# గూడూరు వార్తలు

*** మా విలేఖరి ***

## రేట్ పేయర్ల సంఘం

సర్వసభ్య సమావేశం 15 తేది జరిగి, నూతన సంవత్సరానికి శ్రీ ఆనపల్లి సుబ్బరామరెడ్డి అధ్యక్షునుగా; శ్రీ ఆదూరి పద్మనాభం, శ్రీ వాకాటి రమణారెడ్డి ఉపాధ్యక్షులుగా; శ్రీ మూరిశెట్టి కృష్ణయ్య, శ్రీ చలంచాల వెంకటరమణయ్య సంయుక్త కార్యదర్శులుగా; శ్రీ దామా వెంకటకృష్ణయ్య కోశాధికారిగా, మరి 13 మంది సభ్యులు ఎన్నుకోబడిరి.

నాటి సాయంకాలం శ్రీ పి. సి. రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో, శ్రీయుతులు ఆనపల్లి సుబ్బరామరెడ్డి, ఆదూరు పద్మనాభం, మొగిలి లీలామోహన్, కమ్మిటి వెంకటసుబ్బయ్య, వాకాటి రమణారెడ్డి ప్రభృతులు ఉపన్యసించారు.

—కొరవ 10-వ పేజీలో

జమ్మివారి లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

మా డాక్టరు ప్రతి నెలా వచ్చెదరు

| ప్రదేశం: | తేది: | సమయం : ఘగలు | అడ్రసు: |
| --- | --- | --- | --- |
| నెల్లూరు | 6 | 9 నుండి 12 గం. వరకు | అజంతాహోటల్ - ట్రంకురోడ్డు. |
| సికింద్రాబాద్ | 8 | 9 నుండి 12 గం. వరకు | తాజ్‌మహల్ హోటల్ - సరోజనిదేవిరోడ్డు. |
| హైద్రాబాద్ | 9 | 9 నుండి 12 గం. వరకు | న్యూతాజ్ మహల్ హోటల్ - రెసిడెన్సీరోడ్డు |
| తెనాలి | 12 | 9 నుండి 11 గం. వరకు | కన్యకాపరమేశ్వరి సత్రము. |
| చీరాల | 13 | 9 నుండి 5 గం. వరకు | తాజ్‌మహల్ లాడ్జి - (రైల్వేస్టేషను దగ్గర) |
| గుంటూరు | 14 | 9 నుండి 12 గం. వరకు | మెడికల్ స్టోర్సు - కొత్తపేట. |

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు,
హెడ్డాఫీసు - గాంధీనగర్ పోస్టు - విజయవాడ-3.
బ్రాంచి : ఓగుగంటివారివీధి - విజయనగరము.

